## కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కేంద్ర మంత్రి



స్వామి వారిని దర్శించుకుంటున్న కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల

**కొమురవెల్లి, జూన్ 29, ప్రభాతవార్త :** కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల గురువారం కొమురవెల్లిలో పర్యటించారు. మొదట మండల కేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను కేంద్ర మంత్రికి అందించారు. అనంతరం కొత్తపల్లి– మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను పరిశీలించారు. కొము రవెల్లిలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసేలా రైల్వే మంత్రికి వివరించి రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.




## గ్రూప్4 పరీక్ష కేంద్రాలకు ప్రత్యేక బస్సులు : డిఎం

**హుస్నాబాద్, జూన్29, ప్రభాతవార్త :** జూలై 1న నిర్వహించనున్న గ్రూపు1పరీక్షకు తాము సైతం పరీక్షలు రాయబోయే వారికి అండగా నిలుస్తూ వారిని పరీక్ష కేంద్రాలకు చేర్చేందుకు అందుబాటులో ఉంటామని హుస్నాబాద్ ఆర్టీసి డిపో మేనేజర్ సిహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో గ్రూపు1పరీక్షకు హుస్నాబాద్ నుండి పరీక్షలు నిర్వహించే స్థలాలైన కరీంనగర్, హుజురాబాద్, జనగామలకు ప్రత్యేక బస్‌లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గ్రూప్1 పరీక్షలో 2154 అభ్యర్థులకు ఎనిమిది పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నర్వహిస్తున్నందున ఈ అదనపు బస్ సర్వీస్‌లను ఏర్పాటు చేసినట్లు వెంకటేశ్వర్లు వివరించారు. ఉదయం నుండి నిరంతరం నిడిచే బస్‌లతో పాటుగా అదనంగా మరో నాలుగు బస్‌లను కరీంనగర్‌కు, హుజురాబద్‌కు రెండు బస్‌లు, జనగామ నుండి ఉదయంతో పాటు రాత్రిపూట నైట్‌హాల్ట్ బస్‌నుఅదనంగా ప్రవేశపెడతున్నట్లు వెంకటేశ్వర్లు వివరించారు. ఈ అవకాశాన్ని పరీక్ష రాసే విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలని ఆయన సూచించారు



సాయిచంద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు

## సాయిచంద్ మరణం తీరని లోటు

### మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నివాళులు

**సిద్దిపేట రూరల్, జూన్ 29, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ మరణం తీరని లోటని పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు లు అన్నారు. జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సాయిచంద్ చిత్ర పటానికి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అయన అత్మకుశాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సాయిచంద్ తన అటపాటతో ఉద్యమానికి ఊపిరి పోసాడని గుర్తు చేశారు. ఎంతో మంది ఉద్యమకారులు సాయిచంద్ పాటలకు అకర్షితులై ఉద్యమంలో పని చేశారని పేర్కొన్నారు. సాయిచంద్ మరణం రాష్ట్రానికే తీరని లోటు అన్నారు. సాయిచందు భౌతికంగా దూరమైన తను పాడిన పాటల రూపంలో బతికే ఉంటారని పేర్కొన్నారు. సాయిచంద్ కుటుంబీకులకు సంతాపం తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు నాయకం లక్ష్మణ్, గుండ్ల యోగి, బర్ల మల్లికార్జున్, ప్రవీణ్, కో–అప్షన్ సభ్యులు మేర సత్తయ్య, పార్టీ శ్రేణులు ఎల్లయ్య, సాకి అనంద్, కాటం రఘురామ్, రాజు, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గొప్ప కళాకారున్ని కోల్పోయింది

### సాయిచంద్ అకాల మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక, జూన్ 29, ప్రభాతవార్త :** సాయిచంద్ గొంతుకతో తెలంగాణ స్వరాన్ని ఉద్రూతలు ఊగించిన తెలంగాణ గానం, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ గాయకుడు సాయిచంద్ గుండెపోటుతో మరణించడం తెలంగాణకు, బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని మెదక్ ఎంపి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గాత్రంతో తెలంగాణ దూందాం పాటలతో తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించడంతో పాటుగా గొప్ప నాయకుడిగా ఎదిగే క్రమంలో మృతి చెందడం తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. రెండు మాసాల క్రితం దుబ్బాకలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సాయిచంద్ వినిపించిన పాటలు నేటికినా చెవుల్లో మారుమ్రోగుతునే ఉన్నాయన్నారు. ఉద్యమ కాలం నుండి తెలంగాణ సమాజానికి ముఖ్యంగా బిఆర్ఎస్‌కి తన ఆట పాటల ద్వారా ఎనలేని సేవలందించారన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న సాయి అకాల మరణం కలిచి వేసిందన్నారు. అకాల మృతి పట్ల గ్రాఢ సానుభూతి తెలిపారు.

### సాయిచంద్ పార్థివదేహానికి మోహన్‌రెడ్డి నివాళులు



సాయిచంద్ పార్థివదేహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**రాయపోల్, జూన్29 ప్రభాతవార్త:** గాయకుడు, గిడ్డంగుల కార్పోరేషన్ చైర్మన్ సాయిచంద్ గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధకరమని దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం సాయిచంద్ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ కళాకారుడు, మలిదశ ఉద్యమ సమయంలో తన పాటలతో ఉద్యమకారుల్లో స్ఫూర్తిని రాజేసిన గాయకుడు సాయిచంద్ హఠాన్మరణం తెలంగాణ సమాజాన్ని దిగ్భ్రాంతికిలోను చేసిందన్నారు. మామిడి మోహన్ రెడ్డి వెంట జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి తదితరులు ఉన్నారు.

### మూగబోయిన ఉద్యమ దళిత గీతిక

**సిద్దిపేట రూరల్, జూన్ 29, ప్రభాతవార్త :** అట పాట, మాటలతో వేదికలను అలరించిన ఉద్యమ దళిత గీతిక మూగబోయిందని డిడబ్ల్యుజెఎస్ జిల్లా అధ్యక్షులు జంగం రాజ లింగం, ప్రధాన కార్యదర్శి మంద జనార్ధన్‌లు అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల కార్పోరేషన్ చైర్మన్, ప్రముఖ గాయకుడు సాయిచంద్ మరణం పట్ల సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో గురువారం సంతాపం తెలిపి అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి ప్రముఖ గాయకుడిగా ఎదిగిన సాయిచంద్ తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలక పాత్ర పోషించారని తెలిపారు. పేద కుటుంబం నుంచి ఎదుగుతున్న బిడ్డలు అకాల మరణం చెందడం బాధకరమన్నారు. సాయిచంద్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో డిడబ్ల్యుజెఎస్ నాయకులు దేవి కిరణ్, పిన్నింటి ప్రభుదాస్, దాసరి చంద్రం, పత్రి ప్రకాష్, మన్నె వెంకట్, బాబురావు, చందు తదిరులు పాల్గొన్నారు.

### ప్రజా గొంతుక సాయిచంద్ మరణం బాధాకరం

**కాంగ్రెస్ పార్టీ నాయకులు : శ్రీనివాస్‌రెడ్డి**

**తొగుట, జూన్ 29, ప్రభాతవార్త :** తన పాటలతో మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రజలను చైతన్య పరిచిన ప్రజా గొంతుక సాయిచంద్ మరణం బాధకరమని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అవేదన వ్యక్తం చేశారు. గాయకుడు, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పోరేషన్ చైర్మన్ సాయిచంద్ మరణం పట్ల అయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి కుటుంబీకులను సంతాపం తెలియజేశారు. అయన మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటు అన్నారు. ప్రభుత్వం సాయిచంద్ కుటుంబాన్ని అదుకోవాలన్నారు.

### సాయిచంద్ మరణం సమాజానికి తీరనిలోటు

**మిరుదొడ్డి, జూన్ 29, ప్రభాతవార్త :** తెలంగాణ మలిదశ ఉద్యమ కళాకారుడు సాయిచంద్ మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. గుర్రంగూడలో సాయిచంద్ మృతదేహానికి శంకర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో తన అట పాట ప్రజా చైతన్యం చేసి ప్రముఖ కళాకారుడుగా మారి పేరు ప్రఖ్యాతలు పొందారని గుర్తు చేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా నిలువాలన్నారు.

# గౌరవెల్లిని ముద్దాడిన గోదావరి జలాలు

**- రెండో సారి ట్రయల్‌రన్ సక్సస్**
**- పదిరోజుల్లో సీఎం చేతుల మీదుగా ప్రాజెక్టు ప్రారంభిస్తాం**
**- ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

**హుస్నాబాద్, జూన్29, ప్రభాతవార్త :** మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గ రైతాంగానికి సాగునీటిని అందించాలనే ఉద్దేశంతో నిర్మించిన గౌరవెల్లి ప్రాజెక్టును గురువారం రోజున గోదావరి జలాలు ముద్దాడాయి. గౌరవెల్లి ప్రాజెక్టు రెండవ ట్రయల్‌రన్‌ను ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ప్రారంభించి గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఈ ప్రాంతం రైతాంగం 50 ఏండ్ల కళ నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశా రు. ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వాలు 1.14 టిఎంసిగా డిజైన్ సేసి వర్షాల కు వరదలు వస్తేనే నిండేలా చేశారన్నారు. కానీ ఈ ప్రాంత రైతాంగ సమస్యలు తెలిసిన ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో ఆలోచించి రీడిజైన్‌లో భాగంగా దీని సామర్థ్యాన్ని 8.23 టిఎంసిలకు పెంచి దానిని పూర్తి చేసి మూడు 32 మెగా వాట్ల మహాబలి మోటర్లు 126 మీటర్లు ఎత్తిపోసే విధంగా బిగించడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టుకు సహకరించిన నిర్వా సితుల త్యాగం వెలకట్టలేనిదన్నారు. నిర్వాసితుల త్యాగాన్ని గుర్తించిన ప్రభుత్వం మొదట ఎకరాకు 2లక్షల10వేలు పరిహారం ఉండగా 4లక్షల 50వేలు తర్వాత 6లక్షల 95వేలు, అనంతరం 2013 చట్టం ప్రకారం వారికి 8లక్షల ప్యాకేజీ ఇప్పించడంతో పాటు 947 కుటుంబాలలో 337 కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద 8లక్షల చొప్పున ఇవ్వడం జరిగిందన్నారు. అంతే కాకుండా రెండవ విడత పరిహారం తీసుకున్న నిర్వాసితులకు ఎకరాకు 15లక్షల నుండి 18లక్షలు ఇచ్చామని ఇంకో 30 ఎకరాల వరకు పరిహారం ఇవ్వాల్సి ఉందన్నారు. వారికి సైతం 2013 చట్టం ప్రకారం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ప్రాజెక్టులో భూ ములు కోల్పోయిన వారిలో జిఆర్ఆర్ నంబర్ లేకపోయినా.. ఇండ్లు లేకపోయినా.. ఎస్సి, ఎస్టి, బిసిలకు భూముల పత్రాలు లేకున్నప్పటికి 100శాతం పరిహారం ఇచ్చామన్నారు. నిర్వాసితులు ఎక్కడ కాలనీలుగా ఏర్పడి ఇండ్లు కట్టుకున్నా అక్కడికి తానే స్వయంగా వెల్లి భూమి పూజ చేశానని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వార మంజూరయ్యే గృహలక్ష్మి పథకాన్ని ముందు నిర్వాసితులకే ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పూర్తికి ఇంకో 2000ల ఎకరాలు కావాలి ఉందని, ఇందుకు 200లకోట్లు మంజూరయ్యా యన్నారు. కోహెడ, అక్కన్నపేట, కన్నారంకు కాలువలు ఇది వరకే పూర్త య్యాయన్నారు. వచ్చే పది రోజుల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా గౌరవెల్లి ప్రాజెక్టును ప్రారంబించి లక్ష మందితో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు.

### ప్రతిపక్షాల మాటలు అర్థరహితం : ఎమ్మెల్యే

గౌరవెల్లి ప్రాజెక్టు విషయంలో ప్రతిపక్షాల మాటలు అర్థరహితమని ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ట్రయల్‌రన్ అనంతరం ఆయన మాట్లాడుతూ గత పాలకులు ప్రత్యేక తెలంగాణకు ముందు ఈ ప్రాంతంలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. 2009నుండి 14 వరకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు అప్పుడు ఎంపిగా ఉన్న పొన్నం ప్రభాకర్, అప్పటి ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిలు ఈ ప్రాజెక్టులో కనీసం తట్టెడు మట్టి తీయలేరని విమర్శించారు. కానీ ప్రత్యేక తెలంగాణ అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయక త్వంలో గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి నేడు అందులోకి నీటిని సైతం విడుదల చేశామన్నారు. ముఖ్యమం త్రి కేసీఆర్ మొదటి సారి హుస్నాబాద్ పర్యటనలో ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చి ఇచ్చిన హామీని నెరవేర్చారని గుర్తు చేశారు. నేడు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల సహకారంతో హుస్నాబాద్‌లో ఆర్డీవో కార్యాలయంతో పాటు, ఏసిపి కార్యాలయం, 16 సబ్‌స్టేషన్లు, ఆర్ అండ్‌బి, నేషనల్ హైవే ఆఫీస్, పాలిటెక్నిక్ కళాశాల, మోడల్ స్కూల్, బిసి, ఎస్సి, ఎస్టీ రెసిడెన్సిల్ స్కూల్స్, డిగ్రీ కళాశాల, టిటిసి సెంటర్, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్‌తో పాటు ప్రతీ గ్రామానికి లింకు రోడ్లు, సీసీరోడ్లు, మురుగు కాలువలు, ఇంటింటికి మిషన్ భగీరథ నీరు, సామాజిక భవనాలు, వైకుంఠదామాలు, పల్లెప్రకృతి వనాలు, చెరువుల మరమ్మత్తులు చేయడంతో పాటు తండాల అభివృద్ది కోసం ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన విషయాలను గుర్తు చేశారు. హన్మకొండ జడ్పి చైర్మెన్ సుధీర్‌కుమార్, సిద్దిపేట జడ్పి వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి, ఎంపిపి మాలోతు లక్ష్మి భీలునాయక్, జడ్పిటిసి భూక్య మంగ శ్రీనివాస్, హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న, ఏఎంసి చైర్మెన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డితో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేట పట్టణంలోని ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

## జిల్లాలో ఘనంగా బక్రీద్ పండుగ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో ముస్లిములు బక్రీద్ పర్వదినాన్ని గురవారం ఘనంగా జరుపుకునా న్నరు. పండ గను పురస్కరించుకొని ఉదయానే న్న నూతన వస్త్రాలు ధరించిన ముస్లిం సోదరులు సమీప ఈద్గాల్లో ప్రార్థనలు జరిపారు. సిద్దిపేట పట్టణంలోని ప్రధాన ఈద్గా, చిన్న మసీదు, పెద్దమసీదుతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లోని మసీదుల్లో ముస్లిం సోదరులు ప్రార్థనలు జరిపారు. అనంతరం ఒకరినొ కరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సిద్దిపేట పట్టణంలోని మెదక్ రోడ్డులో గల ఈద్గా వద్ద పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్లు గుండ్ల యోగి, నాయకం లక్ష్మ ణ్, అరవింద్‌రెడ్డి, కలకుంట్ల మల్లికార్జున్, కాటం శోభరాఘు రామ్, పార్టీ శ్రేణులు ముస్లిం సోదరులకు బక్రిద్ శుభాకాం క్షలు తెలియజేశారు. సిద్దిపేటతోపాటు జిల్లాలోని అయా మండలాల్లో బక్రీద్ పండగను ఘనంగా జరుపుకున్నారు. కాగా కుంబాల ప్రవీణ్‌రెడ్డి ట్రస్టు అధ్వర్యంలో ఈద్గా వద్ద బక్రిద్ పర్వదినం సందర్భంగా వాటర్, బట్టర్ మిల్క్‌ను పంపిణీ చేశారు.

### నర్సాపూర్‌లో బక్రీద్, తొలిఏకాదశి పండగల సందడి

**నర్సాపూర్, జూన్ 29.ప్రభాతవార్త:** నర్సాపూర్‌లో పట్టణంలో గురువారం ముస్లీం లకు బక్రీద్ పండగ, హిందువులకు తొలిఏకాదశి పండగల సందర్భంగా నర్సాపూర్ పట్టణంలో సందడిసందడిగా నెలకొంది. ఈసందర్భంగా ముస్లీం మత పెద్దలు మజీద్ లల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అదేవిదంగా పెద్దల స్మరించుకుంటు బక్రీద్‌పండగను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఒకరినొకరు అలాయ్ బలాయ్ తీసుకుంటు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కాగా హిందువులు తొలిఏకాదశీ పండగ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కొందరు ఏకాదశీ ఉపవాసాలు చేయడం జరిగింది. అనంతరం ఇండ్లల్లో వంటకాలు చేసుకొని పెద్దలకు నైవైద్యాలు సమర్పించి తొలిఏకాదశీ పండగను ఘనంగా జరుపుకున్నారు. కాగా ఈ సంవత్సరం హిందు, ముస్లీంలకు ఒకే రోజు ఈ పండగలు రావడం విశేషంగా చెపుకోవచ్చు అదేవిదంగా నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురలీయాదవ్ ముస్లీం సోదరులను కలిసి అలాయ్ బలాయ్ తీసుకొని బక్రీద్ శుబాకాంక్షలు తెలిపారు. అంతేగాక హిందువులకు తొలిఏకాదశీ పండగ సంద్భంగా ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు..

### అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలి :ఎమ్మెల్యే

**పటాన్‌చెరువు, జూన్ 29, ప్రభాతవార్త:** త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని, అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడు ఉండాలని పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని పటాన్‌చెరువు పట్టణంలోని తన నివాసంలో ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మినీ ఇండియాగా పేరొందిన పటాన్‌చెరువు నియోజకవర్గంలో దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు కలిసిమెలిసి జీవించడంతో పాటు అన్ని పండుగలు కలిసి చేసుకుంటారని తెలిపారు. గంగా జమున తెహజీబ్ సంస్కృతికి తెలంగాణ నిదర్శనమన్నారు. పట్టణంలో సయ్యద్ హజరత్ మురాద్ అలీషా దర్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.



మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్‌కు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం



ముస్లిం సోదరులతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



బక్రీద్ పండగ సందర్భంగా ముస్లీం సోదరులను కలిసి అలాయ్ బలాయ్ తీసుకొని శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్‌మురళీయాదవ్ తదితరులు

## గ్రూప్-4 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

### పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు: సీపీ

**సిద్దిపేట రూరల్, జూన్ 29, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి అధ్వర్యంలో జూలై 1న జిల్లాలో నిర్వహించే గ్రూప్–4 రాత పరీక్ష కేంద్రల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ శ్వేత తెలిపారు. గురువారం అమె మాట్లాడుతూ జిల్లాలో 80 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో సిద్దిపేట పట్టణంలో 36, చిన్నకోదూరు 3, గజ్వేల్ 14, జగదేవాపూర్ 1, హుస్నాబాద్ 8, బెజ్జంకి 2, చేర్యాల 4, కొండపాక 5, కుకునూర్‌పల్లి 1, దుబ్బాక 6 చొప్పున జిల్లాలో మొత్తం 80 పరీక్ష కేంద్రాలు ఉన్నాయన్నారు. జూలై 1న ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పరీక్ష కేంద్రల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టు పక్కల లౌడ్ స్పీకర్లు మూసి వేయాలని అదేశించారు. పరీక్ష కేంద్రానికి 2 గంటల ముందే చేరుకోవాలన్నారు. మొదటి పేపర్ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, రెండో పేపర్ మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్ తీసుకోవడం జరుగుతుందన్నారు. అభ్యర్థుల ఫోటో గుర్తింపు కార్డు ఉంటేనే అనుమతి ఉంటుందన్నారు. పరీక్ష సమయానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రాల గేట్లు మూసి వేయడం జరుగుతుందన్నారు. ఉదయం 9–45 తర్వాత, మధ్యాహ్నం 2–15 తర్వాత పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించే ప్రసక్తి లేదన్నారు. చివరి నిమిషంలో వచ్చి ఇబ్బంది పడకుండా సకాలంలో పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి బ్యాగులు, సెల్‌ఫోన్లు, స్మార్ట్‌పోన్లు, వాచ్‌లు, క్యాలిక్యులేటర్, తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించారని తెలిపారు. షూ వేసుకొని పరీక్ష కేంద్రానికి రావద్దన్నారు. అభ్యర్థులు తమ వెంట పరీక్ష హాల్ టికెట్, బ్లూ, బ్లాక్ బాల్ పెన్నులు మాత్రమే తీసుకరావాలన్నారు.

## సిద్దిపేటలో ప్రముఖులను కలిసిన కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల



సిద్దిపేటలో డాక్టర్ రామచంద్రరావు దంపతులను కలిసిన కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల

**సిద్దిపేట రూరల్, జూన్ 29, ప్రభాతవార్త :** బిజెపి అధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర పశుసంవర్ధకశాఖ మంత్రి పురుషోత్తం రూపాల సిద్దిపేటలో పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖుల ఇండ్లలోకి వెళ్లి వారిని కలిశారు. మొదట ప్రముఖ వైద్యులు చాకుంట రామచంద్రరావు ఇంటికి వెళ్లి ప్రధాని మోడీ 9 యేండ్ల విజయాలను వివరిస్తూ బుక్‌లెట్‌ను అందజేశారు. అలాగే ప్రముఖ వ్యాపారవేత్త కూర పాండరి, సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ విజయాలను వివరించారు. అనంతరం శివాజీనగర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట పార్టీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, వంగ రామచంద్రా రెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ తదిత రులు పాల్గొన్నారు.


### జూలై 1న గ్రూప్-4 పరీక్ష కేంద్రాల విద్యాసంస్థలకు సెలవు

**జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్**

**సిద్దిపేట రూరల్, జూలై 29, ప్రభాతవార్త :** టిఎస్‌పిఎస్‌సి అధ్వర్యంలో జూలై 1న నిర్వహించ తలపెట్టిన గ్రూప్–4 పరీక్ష కేంద్రాలు గల విద్యా సంస్థలకు ఆ రోజు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ తెలిపారు. జూలై 1న జిల్లా వ్యాప్తంగా గ్రూప్–4 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గ్రూప్–4 పరీక్ష నిర్వహించే పరీక్ష కేంద్రాల విద్యాసంస్థలన్నింటికి సెలవు ప్రకటించడం జరిగిందని అయా విద్యా సంస్థల యాజమాన్యం, తల్లిదండ్రులు గమనించాలన్నారు.

# రూ.12 కోట్ల చెరుకు బకాయిలు చెల్లించేదెప్పుడు?

**బిఆర్ఎస్ ఇచ్చిన హామీల అమలు చేయాలి**
**ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి**



చెరుకు రైతులతో సమావేశంలో పాల్గొన్న ఎంపిపి గిరిధర్‌రెడ్డి

**జహీరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నిజాం షుగర్ చక్కర కర్మాగారంపై చేసిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని, రైతులకు అందాల్సిన 12 కోట్ల చెరుకు బిల్లులు చెల్లించేదెప్పుడని జహీరాబాద్ ఎంపిపి అధ్యక్షులు ఎన్ గిరిధర్‌రెడ్డి ప్రశ్నించారు. గురువారం చెరుకు రైతులు, ట్రెడెంట్ చక్కర కర్మాగార కార్మికులు బిల్లుల బకాయిలపై ఎంపిపి అధ్యక్షులు ముందు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రయివేటు పరమైన ట్రెడెంట్ కర్మాగారాన్ని బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే ప్రభుత్వం కర్మాగారాన్ని కొనుగోలు చేస్తుందని హామి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కర్మాగారాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో కర్మాగార స్థలాన్ని ప్లాట్లుగా చేసి అమ్ముకుంటున్నా ప్రభుత్వానికి పట్టక పోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హయాంలో కర్మాగార సమస్యలు వస్తే స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పరిష్కరించే వారని, ఆ పరిస్థితి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొరవడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి చెరుకును పండించి కర్మాగారానికి తోలిన రైతులకు చెల్లించాల్సిన 12 కోట్ల రూపాయలను వెంటనే చెల్లించేలా కేన్ కమీషనర్, కంపెనీ కర్మాగార యాజమాన్యం చర్యలు తీసుకోవాలని సూచించారు. లాకౌట్ ఎత్తేసి కార్మికుల పెండింగ్ బకాయిలను సైతం త్వరగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కాకుండా ప్రయివేటు వ్యక్తులు కర్మాగారాన్ని కొనాలన్నా, అమ్ముకోవాలన్న తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కర్మాగారంలో మరమ్మత్తులు చేపట్టి క్రషింగ్ ప్రారంభించాని సూచించారు. రైతులకు, కార్మికులకు వెంటనే బకాయి పడ్డ బిల్లులు చెల్లించకుంటే కర్మాగారం ముందు రైతులు, కార్మికులతో కలిసి కర్మాగారాన్ని ముందు ధర్నా చేయాల్సి వస్తుందని గిరిధర్‌రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కండెం నర్సింలు, జహీరాబాద్, న్యాల్‌కల్, కోహీర్ మండలాల పార్టీ అధ్యక్షులు పి నర్సింహారెడ్డి, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, రామలింగారెడ్డి, జహీరాబాద్ ఎంపిపి ఉపాధ్యక్షులు రాములు, జడ్పీటిసి సభ్యులు నాగిశెట్టి రాథోడ్, మొగుడంపల్లి మండల ఎంపిపి అధ్యక్షులు ప్రియాంక గుండారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ఇమాం పటేల్, సర్పంచ్ నర్సింహారెడ్డి, ఎస్‌సి సెల్ వైస్ చైర్మన్ భీమయ్య, ఎంపిటిసి సభ్యులు నర్సిములు, రాంచెందర్, ఎన్ఎస్‌యుఐ నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి, నాగిరెడ్డి, మల్లారెడ్డి, సోమశేఖర్, జగన్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



న్యాల్‌కల్‌లో బిజెపి ప్రగతిపై వివరిస్తున్న బిజెపి జిల్లా నాయకులు

## న్యాల్‌కల్‌లో మహాజన్ సంపర్క్ అభియాన్

### -ప్రగతిపై వివరించిన జిల్లా నాయకులు

**న్యాల్‌కల్, జూన్ 29, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం గత 9 సంవత్సరాలుగా భారత దేశానికి అందించిన సేవలు, అమలు చేస్తున్న పథకాలపై, చేపడుతున్న అభివృద్ధి పనులపై భారతీయ జనతా పార్టీ నాయకులు మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో వివరించారు. బిజెపి మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం న్యాల్‌కల్‌లో నిర్వహించిన ఇంటింటి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పి సుధీర్‌కుమార్, అభియాన్ ఇంచార్జి మల్లికార్జున్ పాటల్‌లు హాజరు కాగా పార్టీ మండల అధ్యక్షులు ఏక్‌నాథ్‌పాటిల్ ఆధ్వర్యంలో ఇంటింట్లో ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని గడప గడపకు చేరుకుని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న, చేసిన పథకాలపై కరప్రతాలను పంపిణి చేసి ఇంటి వాసులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా ఝరాసంగం మండల అధ్యక్షురాలు అనిత పాటిల్, జిల్లా ఉపాధ్యక్షురాలు అనిత స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు శోభారాణి, బూత్ అధ్యక్షులు శివ, నాయకులు మనోహర్. సంజీవ్, ఓంకార్ యాదవ్, సంపత్, ప్రణయ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మృత దేహం లభ్యం

**సిద్దిపేట రూరల్, జూన్ 29, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణ శివారులోని హరిహర రెసిడెన్సీ సమీపంలో మహిళ మృత దేహం లభించింది. త్రీ టౌన్ సీఐ భానుప్రకాష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్‌కు చెందిన రాజమ్మ(40) అనే మహిళ కుటుంబ కలహాల మూలంగా ఇంటి నుంచి వెళ్లి పోయినట్లు తెలిపారు. మహిళ కుటుంబీకులు మేడ్చల్ పోలీసు స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. విచారణలో భాగంగా ఓ వ్యక్తిని విచారించగా రాజమ్మను చంపి సిద్దిపేట శివారులో పడేసినట్లు అంగీకరించినట్లు తెలిపారు. మేడ్చల్ పోలీసులు మృత దేహం స్వాధీనం చేసుకున్నారు.

## కూడవెల్లి రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

**దుబ్బాక, జూన్ 29, ప్రభాతవార్త :** ఆషాడ శుద్ద తొలి ఏకాదశి సందర్భంగా దక్షిణ కాశీగా పిలువబడే అక్బర్‌పేటభూంపల్లి మండలం లోని రామేశ్వరంపల్లి గ్రామంలో కూడవెల్లి రామలింగేశ్వరస్వామి ఆలయంలోని స్వామిని గురువారం దుబ్బాక ఎమ్మెల్యే రఘునంధన్ రావు దంపు తులు రామలింగేశ్వర దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఆయురారో గ్యాలతో పాటుగా సిరి సంపదలతో తూలతూగాలని భగవంతున్ని వేడుకోవాడం జరిగిందన్నారు. బిజెపి నాయకులు చింత సంతోష్‌కుమార్ గుప్త, కిష్టంగారి సుభాష్ రెడ్డి, పెద్దొల్ల నవీణ్, మంగలి సాయిలు, పూజరులు సాంకేత్ శర్మ, శ్రీనివాస్ శర్మ, ఆలయ డైరెక్టర్ తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 4 విద్యార్థులకు ప్రత్యేక బస్సులు

**నర్సాపూర్, జూన్ 29, ప్రభాతవార్త:** జులై 1 వ తేదీనా జరుగబోయే గ్రూప్ 4 పరీక్షలకు హాజరయ్యే విధ్యార్థుల కోసం నర్సాపూర్ ఆర్టీసి బస్ డిపో నుండి 10 ప్రత్యేక బస్సులను నడపడం జరుగుతుందని నర్సాపూర్ ఆర్టీసి బస్‌డిపొ మేనేజర్ రవిందర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్‌లో గ్రూప్ ఫోర్థ్ పరీక్షలు రాసే విధ్యార్థుల సౌకర్యం కోసం నర్సాపూర్ నుండి బాలానగర్, సంగారెడ్డి, తూప్రాన్, పటాన్‌చేరువు,జోగిపేట తదితర ప్రాంతాలకు ప్రత్యేకంగా ఈ బస్సులను నడపడం జరుగుతుందని తెలిపారు. ఈమేరకు ఈ అవకాశాన్ని విధ్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ రవిందర్ తెలిపారు.

## ఊట్ల గ్రామంలో గీత జ్ఞాన యజ్ఞం




భక్తులకు ప్రవచనాలు బోధిస్తున్న దత్త పీఠాధిపతి బ్రహ్మం

**పటాన్‌చెరువు, జూన్ 29, ప్రభాతవార్త:**
ఊట్ల గ్రామంలో తొలి ఏకాదశి సందర్భంగా శ్రీరామ భక్త భజన మండలి ఆవరణలో భజన మండలి భక్తులు గురువారం గీత జ్ఞాన యజ్ఞం నిర్వహించారు. హోమం, గీతా పారాయణం చేశారు. ఈ కార్యక్రమానికి దత్త పీఠాధిపతి బ్రహ్మం, రామచంద్ర మిషన్ నుంచి భగవాన్ దాస్, అచల పీఠం నుంచి జక్కపల్లి రమేష్, అరుంధతి మాతాజీ వచ్చారు. భగవద్గీత గురించి దత్త పీఠాధిపతి బ్రహ్మం చెప్పిన ప్రవచనాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజ నేయులు, మాజీ సర్పంచులు జింకల శివరాజ్, వెంకటరామిరెడ్డి, శ్రీరామ భక్త భజన మండలి నిర్వాహకుడు జహంగీర్‌రెడ్డి, భక్తులు జింకల శ్రీనివాస్, ఎం.లక్ష్మణ్, సిహెచ్.శ్రీనివాస్, హనుమాన్ ఆలయ కమిటీ ఛైర్మన్ యాదగిరి పర్వతాలు, విఠోబా, మహేందర్‌రెడ్డి, జింకల నర్సింలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అఫ్జల్‌గంజ్‌లో తొలి ఏకాదశి వేడుకలు

**అఫ్జల్‌గంజ్, జూన్ 29 ప్రభాతవార్త:** తొలి ఏకాదశి పూజలను ఉస్మాన్ షాహిలోని విఠలేశ్వర ఆలయంలో గురువారం అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఆలయంలో తెలంగాణ భజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు గుప్త, గోల్కొండ బిజెపి జిల్లా అధ్యక్షులు వి.పాండుయాదవ్, బిజెపి నాయకులు బోయిని వెంకటేష్ యాదవ్, రఘునందన్‌యాదవ్ విఠలేశ్వర స్వామి, రుక్మిణబాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

## బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

**గోషామహల్, జూన్ 29ప్రభాతవార్త:** గోషామహల్ నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు మాజీ కార్పొరేటర్ పి.మమతసంతోష్ గుప్త తెలిపారు. ఈ మేరకు గురువారం గన్‌ఫౌండ్రి డివిజన్ పరిధిలోని హన్‌మాన్ టేకిడిలో బిఆర్ఎస్ కార్యాలయాన్ని ఏరా ్పటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నేత, బిఆర్ఎస్ నాయకులు ఆర్వీ మహేందర్‌కుమార్, మాజీ కార్పొరేటర్ ముఖేష్‌సింగ్, బిఆర్ఎస్ నాయకులు దిలిప్‌ఘనాతే తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి. సంతోష్‌గుప్త మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. కలిసి కట్టుగా నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ముందుకు వెళ్తామన్నారు. నియోజకవర్గంలో బిజెపిని ఓడించడమే బిఆర్ఎస్ లక్ష్యమన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు.



స్వర్గీయ సాయిచంద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ నాయకులు



సాయిచంద్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్



సాయిచంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దళిత ప్రజా సంఘాల నాయకులు

# సాయిచంద్ మరణం తెలంగాణకు తీరని లోటు

**నర్సాపూర్, జూన్ 29, ప్రభాతవార్త:** ఉద్యమ గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్ సాయిచంద్ మరణం సమాజానికి తీరని లోటని నర్సాపూర్ బిఆర్ఎస్ నాయకులు, నర్సాపూర్ చైతన్య కళాబృందం కళాకారులు పేర్కొన్నారు. ఈ సందర్బంగా సాయిచంద్ మృతి పట్ల వారు తీవ్ర సంతాప వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా వారు నర్సాపూర్ బస్టాండ్ ఎదురుగా గల మెయిన్ రోడ్డులో స్వర్గీయ సాయిచంద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన సమాజానికి, ఉద్యమానికి ఊపిరి పోసే విదంగా పాటలు పాడి అందరి మన్ననలు పొందాడన్నారు. ఆయన చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని కట్టబెట్టినట్టు తెలిపారు. కళామతల్లి ముద్దుబిడ్డ అయిన సాయిచంద్ మరణం తీరని లోటని ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్ర శేఖర్, పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి, నాయకులు నాగేశ్, కమ్మరి కృపాచారి, ఆంజనేయులుగౌడ్, శ్రీకాంత్‌గౌడ్, నరేందర్‌రెడ్డి కళాకారులు రమేశ్, కృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ ఛైర్మన్ మురళీయాదవ్ సంతాపం

ఉద్యమ గాయకుడు సాయిచంద్ మృతి చెందడం చాల బాధాకరమని నర్సాపూర్ మున్సిపల్ ఛైర్మన్ మురళీ యాదవ్ అన్నారు. ఈసందర్బంగా సాయిచంద్ గుండె పోటుకు గురై అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి సమాజానికి ఉద్యమానికి తీరని లోటని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈసందర్బంగా సాయిచంద్ కుటుంభానికి సానుభూతిని వ్యక్తం చేసి వారికి మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతుడని వేడుకున్నారు. సాయిచంద్ కు ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

### గజ్వేల్‌లో..

**గజ్వేల్, జూన్ 29 (ప్రభాతవార్త):**
తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్, ప్రముఖ గాయకుడు సాయిచంద్ మృతి పట్ల ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్మన్ ఎన్‌సి.రాజమౌళితో పాటు పట్టణంలోని ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంతాపం తెలిపారు. ఆయన మృతిచెందిన విషయం తెలుసుకొని గజ్వేల్ పట్టణానికి చెందిన ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో అంత్యక్రియలకు హాజరై అతని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సాయిచంద్ మరణం యావత్ తెలంగాణ ప్రజలను ఎంతో బాధకు గురిచేసిందన్నారు. తన ఆటపాటతో తెలంగాణ ఉద్యమంలో గొప్ప పాత్ర పోషించి ఎంతో మందికి ఉద్యమ స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర తెలంగాణ సమాజం ఎన్నటికీ మరవదన్నారు. భౌతికంగా మన మధ్య లేకున్నా పాట రూపంలో అందరి గుండెల్లో చిరకాలం నిలిచిపోతారన్నారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులతో ఎంతో చనువుగా ఉండేవారని, అందరితో కలిసి మెలసి ఉండి మాట్లాడే వారని, అతని మృతి బాధాకరమని అన్నారు. సాయిచంద్ ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..

**గజ్వేల్, జూన్ 29 (ప్రభాతవార్త):**
దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కారుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ సాయిచంద్ అకాల మరణం పట్ల గురువారం గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని గడప గడపకు తీసుకెళ్ళి ఆయన ఆచరణ మార్గమే సరైనదని చెప్పిన యోధుడు సాయిచంద్ అని, ఆయన గుండె పోటుతో మరణించడం బాధాకరమన్నారు. యావత్ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అందరిని కలిచివేసే విషయమని, తనకు అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ నాయకుడు తుమ్మ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు పొన్నాల కుమార్, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండస్వామి, మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి, మాల మహానాడు రాష్ట్ర నాయకుడు చిప్పల యాదగిరి, మన్నె కృపానందం, గాలెంక శ్రీనివాస్, పాములపర్తి స్వామి, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి వేణు, యువజన సంఘాల నాయకులు వినోద్, నరేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

## ఆశాడి ఉత్సవాల్లో పాల్గొన్న ఎఫ్‌డిసి ఛైర్మన్

**మర్కుక్, జూన్ 29 (ప్రభాతవార్త):**
ఎంతో మహిమానిత్వం గల దేవాలయం శ్రీ రుక్మిణి పాండురంగస్వామి కొలువైన భవానందపుర్ ఆశ్రమం అని ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని భవానందపూర్‌లో గల శ్రీ రుక్మిణి పాండురంగస్వామిని గురువారం ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు ఆయనకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలుపుతూ అపర పండరిపురంగా విరజిల్లుతున్న పాండురంగ ఆశ్రమం 92వ ఆశాడి ఉత్సవాలలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రుక్మిణి పాండురంగస్వామి ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్ర గణనీయమైన అభివృద్ధి సాధించిందని, దేవాలయాలు శోభాయమానంగా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు. పరమ పవిత్రమైన భవానందపురం రుక్మిణి పాండురంగ ఆశ్రమాన్ని దర్శించి తరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గజ్వేల్ అధ్యక్షుడు డాక్టర్ లింగం, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ, బిఆర్ఎస్ నాయకులు గంగిశెట్టి రవీందర్, పాండురంగ ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు: దేవర వంశీ

**మెహిదీపట్నం, జూన్ 29, ప్రభాతవార్త :** ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతుండడంతోనే రోజు రోజుకు ప్రధాని నరేంద్ర మోదీపై ప్రజలలో ఆదరణ పెరుగుతుందని బిజెపి గుడిమల్కాపూర్ డివి జన్ నాయకులు దేవర వంశీ అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ 9 సంవత్స రాల పరిపాలనలో భాగంగా గురువారం గుడిమల్కాపూర్ డివిజన్ జాఫర్ గూడ, కుమ్రాజీగూడలో ఇంటింటికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ప్రతి ఇంటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం దేవర వంశీ మాట్లాడుతూ.. నేడు దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందంటే ప్రధాన మోదీ చేపడుతున్న కార్యక్రమాలే కారణమన్నారు. దేశ ప్రజలే కాకుండా ప్రపంచ దేశాలు సైతం మోదీని మెచ్చుకుంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాధాకృష్ణ, ముఖేష్‌సాగర్, శ్రీకాంత్‌సాగర్, లక్ష్మికాంత్ యాదవ్, గిరిధర్, సందేశ్‌యాదవ్, సుధాకర్‌యాదవ్, పురుషోత్తం, దేవి శంకర్, శ్రీనివాస్, నవీన్, వెంకటేష్, అశ్విన్ మోదీ, ప్రభుపూజారి, దేవయాదవ్, త్రిలోక్, ప్రణయ్ బస్తీ వాసులు పాల్గొన్నారు.

## తాగునీటి పైప్‌లైన్ పనులు ప్రారంభం

**కంటోన్మెంట్, జూన్ 29 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గం దివంగత ఎమ్మెల్యే జి.సాయన్న నిధుల ద్వారా కంటోన్మెంట్ 6వ వార్డు భారతీ అవెన్యూ కాలనీలో రూ.11 లక్షల వ్యయంతో మంచినీటి పైప్‌లైన్ పనులను కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ, దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు నివేదిత, మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ ఛైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పనస ఎసంతోష్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : నివేదిత

**కంటోన్మెంట్, జూన్ 29 ప్రభాతవార్త:** మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలని దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్యనందిత, నివేదిత, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, మాజీ కో- ఆప్షన్ సభ్యుడు నరిసింహముదిరాజ్ తెలిపారు. తొలి ఏకాదశిని పురస్కరించుకొని రెజిమెంటల్ బజార్‌లోని శ్రీపాండురంగ విఠలేశ్వర వెంకటాద్రి స్వామి వారి ఆలయంలో నిర్వహించిన బ్రహ్మోత్సవ వేడుకలకు వారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. వీరిని ఈఓ జి.సత్యనారాయణ, ఆలయ మాజీ ఛైర్మన్ దాసరి కర్ణకుమార్(చిన్నా), శాలువకప్పి పూలమాలల తో సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు పనస సంతోష్, గ్రేటర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నంది కంటి రవి తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగ విఠలేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

**అడ్డగుట్ట, జూన్ 29 ప్రభాతవార్త:** తొలి ఏకాదశిని పురస్కరించుకొని గురువారం సికింద్రాబాద్ స్టేషన్ సమీపంలోఉన్న శ్రీపాండురంగ విఠలేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుక లకు బేవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నాగేశ్, మోండా డివిజన్ కార్పొ రేటర్ కొంతం దీపిక పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సత్య నారాయణ, మాజీ ఛైర్మన్ దాసరి కర్ణకుమార్, బిఆర్ఎస్ నాయకులు రావుల సతీష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్యేక పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నేత నందికంటి రవి . .

తొలి ఏకాదశిని పురస్కరించుకొని గురువారం పాండురంగ విఠలేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన బ్రహ్మోత్సవ వేడుకల్లో గ్రేటర్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి నంది కంటి రవి పాల్గొని పూజలు నిర్వహించారు.

## ప్రజలకు తొలి ఏకాదశి, బక్రీద్ శుభాకాంక్షలు

**నిజాంపేట్, జూన్ 29 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలందరికీ తొలి ఏకాదశి, బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి. గురువారం తొలి ఏకాదశి పండుగ సందర్భంగా నిజాంపేటలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం బక్రీద్ వేడుకలను ముస్లిం సోదరులతో కలిసి జరుపుకున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గజ్వేల్ అసెంబ్లీ ఇన్‌ఛార్జి ప్రమోద్

## జిల్లా అధ్యక్షుని ఆదేశాల మేరకు నడుచుకోవాలి

### -గ్రూపు రాజకీయాలు చేస్తే చర్యలు తప్పవు : ప్రమోద్

**గజ్వేల్, జూన్ 29 (ప్రభాతవార్త):**
సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి ఆదేశాల మేరకే గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, గజ్వేల్ అసెంబ్లీ ఇన్‌ఛార్జి ప్రమోద్ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గజ్వేల్‌లో కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు తగదని, గ్రూపు రాజకీయాలు చేస్తున్న వారిపై అధిష్టానం సీరియస్‌గా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అందరు కలిసికట్టుగా పనిచేయాల్సిన సమయం వచ్చిందని, ఒకే పార్టీలో ఉంటూ రెండు రెండు సమావేశాలు ఏర్పాటు చేస్తే ప్రజలకు తప్పుడు సమాచారం వెళ్తుందన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సారెడ్డి గతంలో ఒక పర్యాయం ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గానికి ఎన్నో సేవలు అందించారని, అలాంటి నాయకుడి కోసం కార్యకర్తలు, నాయకులు ఆయన నాయకత్వంలో పనిచేయాలని సూచించారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గజ్వేల్‌పై అత్యధికంగా దృష్టి సారించారని, రానున్న ఎన్నికల్లో సిఎం కెసిఆర్‌ను ఓడించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. బిజెపి, బిఆర్ఎస్ తోడు దొంగలేనని, ప్రజలను మోసం చేయడానికే విమర్శలు చేసుకుంటున్నారన్నారు. గజ్వేల్ పట్టణంలో ఉన్న ఒక నాయకుడు కాంగ్రెస్ పార్టీ విధివిధానాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా తను ఇష్టం వచ్చినట్లుగా సమావేశాలు, కార్యక్రమాలు పెడుతున్నారని మా దృష్టికి రావడంతో అతనిపై రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మాణిక్‌ఠాగూర్, పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇకపై కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి ఆధ్వర్యంలోనే సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించాలని లేనిచో కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ చర్యలతో పాటు నోటీసులు అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నేత నాగరాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి ఆంజనేయులుయాదవ్, టిల్లురెడ్డి, క్యాసారం బాబా, వాహిద్‌ఖాన్, అక్కారం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సాయినాథున్ని దర్శించుకున్న భక్తులు



స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

**సిద్దిపేట రూరల్, జూన్ 29, ప్రభాతవార్త :**
జిల్లా కేంద్రంలోని షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ షిరిడి సాయిబాబా సేవా సంస్థ ట్రస్ట్ అధ్వర్యంలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయినాథుని కృపకు పాత్రులైనారని శ్రీ షిరిడి సాయిబాబా సేవా సంస్థ ట్రస్ట్ ఛైర్మన్ కొండ కృష్ణమూర్తి, అధ్యక్షులు గందె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గాడిపల్లి తిరుపతిరెడ్డి, కార్యదర్శ తడకమడ్ల నరసయ్య, సంయుక్త కార్యదర్శి వడితల ప్రభాకర్‌రావు, కోశాధికారి నల్ల శివానందం, ట్రస్టు సభ్యులు తెలిపారు.

## దామరకుంటలో ఘనంగా బక్రీద్ వేడుకలు

**మర్కుక్, జూన్ 29 (ప్రభాతవార్త):** బక్రీద్ పండుగ సందర్భంగా మండల వ్యాప్తంగా ముస్లీంలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని దామరకుంట, కర్కపట్ల, మర్కుక్, పాములపర్తి, కాశిరెడ్డిపల్లి, ఇప్పలగూడెం, పాతూరు, ఎర్రవల్లి, వర్ధరాజ్‌పూర్, శివారువెంకటాపూర్‌తో పాటు పలు గ్రామాల్లో ఉదయాన్నే ముస్లీంలు మసీదుల నుండి ఈద్గాకు వెళ్ళి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదర్ మొహమ్మద్ రసూల్, మదార్, యాసిన్, హుస్సేన్, ఖలీల్, లతీఫ్, ఖాదర్, రఫిక్, షఫీ, అయాన్, హదియాన్, అబ్బు, మజీద్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.



బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ముస్లీంలు



చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## నేటి తరానికి స్ఫూర్తి చాకలి ఐలమ్మ

### పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరువు, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అదే స్ఫూర్తితో పటాన్‌చెరువు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తామని పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరువు మండల పాశమైలారం గ్రామ చౌరస్తాలో సర్పంచ్ మోటే కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, రజక సంఘం ప్రతినిధులు, ప్రజలతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహనీయుల పోరాట చరిత్రను నేటి తరాలకు తెలియజేయ చెప్పాలన్న ఉద్దేశ్యంతో విగ్రహాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం జరిపిన చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్నా ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వివక్షకు గురైన తెలంగాణ ఉద్యమకారులను నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వారి సేవలను స్మరించుకుంటూ వారి గొప్పతనాన్ని నేటి తరానికి తెలియజేయడం జరుగుతుందన్నారు. పటాన్‌చెరువులోని సాకి చెరువు కట్టపై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథరెడ్డి, వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, గ్రామ ప్రజాప్రతినిధులు, రజక సంఘం ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కౌశిక్‌రెడ్డిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### అఖిలభారత కోలి సమాజ్-తెలంగాణ ముదిరాజ్ మహాసభ డిమాండ్

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** ముదిరాజ్ కులానికి చెందిన పాత్రికేయుడిని కొట్టి, తిట్టి అవమానపరిచిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలిన అఖిలభారత కోలీ సమాజ్ -తెలంగాణ ముదిరాజ్ మహాసభ డిమాండ్ చేసింది. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సంయుక్తాధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అఖిలభారత కోలి సమాజ్ ఉపాధ్యక్షుడు రోటం భూపతి ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ స్టేట్ ప్రెసిడెంట్ చొప్పరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై కొన్ని శక్తులు ఆయన్ను రాజ కీయంగా మానసికంగా ఇబ్బందిపెడుతున్నారన్నారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అలాగే తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ముదిరాజ్‌లు పార్టీలకు, సంఘాలకు అతీతంగా ముందుకు వచ్చి నిరసన తెలపడం శుభపరిణామం అన్నారు. అదే ఐక్యతతో సబ్బండ వర్గాలను కలుపుకుని రాజ్యాధికారం దిశగా పయనించాలని ,ఒకప్పుడు బిసికులాల్లో ఐక్యంగా ఉండి పోరాటం చేసిన యోధుల స్ఫూర్తి పొంది ముందు సాగాలన్నారు. అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ జాతికి అన్ని విధాలుగా నష్టం జరిగిందని దేశవ్యాప్తంగా ఒకే రిజర్వేషన్, ఒకటే కులంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. నాయకులు కె. హనుమంతరావు, గరిగంటి రమేష్, పులిజగన్, అశోక్, నారాయణ, సతీష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హిమాయత్‌నగర్ డివిజన్‌లో తాగునీటి సమస్య తీర్చాలి

**హైదరాబాద్, జూన్ 29 ప్రభాతవార్త:** హిమాయత్‌నగర్ డివిజన్‌లోని ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలని డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మిరామన్‌గౌడ్ వాటర్ వర్క్స్ అధికారి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వాటర్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్‌ను ఆమె కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహాలక్ష్మిరామన్‌గౌడ్ మాట్లాడుతూ డివిజన్‌లోని కొన్ని ప్రాంతాలలో ప్రజలు మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నారని, మరి కొన్ని చోట్ల నీటి ప్రషర్ చాలా తక్కువగా వస్తున్నదని విచారం వ్యక్తం చేశారు. బస్తీలలో కొత్త, కొత్త మంచినీటి పైప్‌లైన్‌లు వేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆమె కోరారు.

## బిజెపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

**హైదరాబాద్, జూన్ 29 ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్‌పేట నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థి అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించాలని ఆ పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు ఎన్.గౌతంరావు కార్యకర్తలకు సూచించారు. గురువారం బిజెపి నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబర్‌పేట అసెంబ్లీ విస్తారక్‌ల సమాశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంబర్‌పేట అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి కంచుకోట అందుకే ప్రతి ఒక్క కార్యకర్త బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన మార్గదర్శనం చేశారు. నియోజవర్గంలో ప్రజల సమస్యలను తెలుసుకుని పరి ష్కారానికి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్, అంబర్‌పేట అసెంబ్లీ కన్వీనర్ శ్యామ్ రాజ్, కార్పొరేటర్ అమృత, వనం రమేష్, సూర్యప్రకాష్‌సింగ్, ప్రశాంత్ పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న బిజెపి నాయకులు శివరాజ్ పాటిల్

## నేడు మహాజన్ సంపర్క్ అభియాన్ బహిరంగ సభ

### -హాజరుకానున్న బిజెపి ఎమ్మెల్యేలు, మాజీ మంత్రి

**సదాశివపేట, జూన్ 29, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తన 9 సంవత్సరాల పాలనను పురస్కరించుకుని ఈ నెల 30వ తారీఖున పట్టణంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి 5వేల మందితో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర నాయకులు శివరాజ్‌పాటిల్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజురాబాద్, దుబ్బాక బిజెపి శాసన సభ్యులు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, మాజీ మంత్రి చంద్రశేఖర్‌లు హాజరువుతారన్నారు. బిజెపి భారీ బహిరంగ సభను పురస్కరించుకుని సభ స్థలాన్ని గురువారం బసవ సేవా సదన్ పరిశీలించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు కొండాపురం జగన్, ఎం చంద్రశేఖర్, కృష్ణ, శ్రీశైలం యాదవ్, సత్యనారాయణ, అంజి యాదవ్, పూల వెంకటేష్, కరాటే కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## క్రైస్తవుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### -ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, జూన్ 29, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో రాష్ట్రంలోని క్రిస్టియన్ అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. భారతీనగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో పెంతోకొస్తు చర్చిలో గురువారం ఏర్పాటు చేసిన క్రిస్టియన్ కమ్యూనిటీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు జరిగి ప్రసంగించారు. అన్ని మతాల సారాంశం ఒక్కటే అని, ప్రతి ఒక్కరు పరమత సహనాన్ని పెంపొందించాలన విజ్ఞప్తి చేశారు. కులం, మతం తేడా లేకుండా అందరి అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ప్రత్యేక తెలంగాణలో అన్ని మతాల ప్రధాన పండగలను ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించినట్లు గుర్తు చేశారు. నియోజకవర్గంలోని ఆయా మతాల మందిరాలు, ప్రార్థన స్థలాల నిర్మాణాలకు సొంత నిధులను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు సింధు ఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేష్, బిఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పృథ్వీరాజ్, చర్చి ప్రతినిధులు, క్రీస్తు దాసు, చర్చి సభ్యులు పాల్గొన్నారు.

## ట్రెజరి ద్వారా జీతాలు చెల్లించాలి



జీతాలు పెంచాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ల దృశ్యం

**మనూర్, జూన్ 29, ప్రభాతవార్త:** జాతాలను గ్రామ పంచాయితీ చెక్కుల ద్వార కాకుండా పేస్కేలు రూపంలో ట్రెజరి ద్వార ఇప్పించాలని వినతి చేస్తూ గురువారం పంచాయితీ ఆపరేటర్లు స్థానిక శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్ల డివిజన్ కమిటి అధ్యక్షులు శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ జిఓ నెంబర్ 63 ప్రకారం కనీస వేతనం 22వేల 750 రూపాయలను పేస్కేలు రూపంలో అందిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పంచాయితీ కం ప్యూటర్ ఆపరేటర్ల సంఘం డివిజన్ బాధ్యులు తుకారం, మాణిక్ తదితర ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి బిజెపి నేత విరాళం



ఆంజనేయస్వామ ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న బిజెపి నేత రఘువీర్‌రెడ్డి దృశ్యం

**కొల్చారం, జూన్ 29, ప్రభాతవార్త:** మండలంలోని వరిగుంతం గ్రామంలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు రఘువీరరెడ్డి గురువారం 55వేల 555రూపాయల విరాళాన్ని అందచేశారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన రఘువీరారెడ్డికి ఆలయ నిర్మాణ కమిటి బాధ్యులు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పాతురు దయాకర్ గౌడ్, నాయకులు చౌరిగారి భాస్కర్, రాజేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దాడి హేయమైన చర్య: గణపతి

**నాగల్‌గిద్ద, జూన్ 29, ప్రభాతవార్త:** భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ రావణ్ ప్రయాణిస్తున్న కారుపై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరపడం దారుణమైన చర్యగా కెవిపిఎస్ మండల నాయకులు గణపతి ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రశేఖర్ ఆజాద్ రావణ్‌పై దాడి చేసిన గుర్తు తెలియని వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని గణపతి డిమాండ్ చేశారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**పాపన్నపేట, జూన్ 29, ప్రభాతవార్త:** ట్రాక్టర్‌పై నుంచి పడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన చాకలి బాలయ్య (62) గ్రామ పంచాయితీ కార్మికుడిగా సేవలందిస్తున్నాడన్నారు. బుధవారం విధుల్లో భాగంగా సాయంత్రం చెత్తను పారబోసి పంచాయితీ ట్రాక్టర్‌పై డ్రైవర్, మరో కార్మికుడితో కలిసి పంచాయితీకి వెళుతున్న క్రమంలో ట్రాక్టర్‌పై నుంచి కింద పడిపోవడంతో గాయాలు అయ్యాయన్నారు. క్షతగాత్రుడు బాలయ్యను కుటుంబ సభ్యులతో కలిసి చికిత్స నిమిత్తం ఓ ప్రయివేటు వాహనంలో మెదక్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో ప్రథమ చికిత్సలు అందించి మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ తరలిస్తుండగా మార్గ మద్యలో బాలయ్య కానరాని లోకాలకు చేరిపోయాడన్నారు. మృతుడి అల్లుడు కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ వివరించారు.



ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరుల దృశ్య



ఈద్గా వద్ద ప్రార్థనలకు ర్యాలీగా వెళుతున్న ముస్లిం సోదరుల దృశ్యం



బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న దృశ్యం



మనూర్‌లో ఈద్ ముబారక్ తెలుపుకుంటున్న యువకులు

# త్యాగానికి ప్రతీక బక్రీద్

## ఈద్గాలో సామూహిక ప్రార్థనలు

**కొల్చారం, జూన్ 29, ప్రభాతవార్త:** త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం అని కొల్చారం మజీద్ ఇమామ్ మహమ్మద్ ఈపాక్, మత పెద్దలు సాదక్ అలీ, ఖదీర్‌లు అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి బక్రీద్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల శివారులోని ఈద్గా వద్ద సామూహికంగా ప్రార్థనలు నిర్వహించారు. పండగను పురస్కరించుకునొ ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యులు మదన్‌రెడ్డి, మహిళా కమీషన్ చైర్మన్ సునితా లక్ష్మారెడ్డిలు ముస్లిం ప్రముఖులకు చరవాణి ద్వార బక్రీద్ ముబారక్ తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో సమీర్, సైకిల్ బాబా, సొహెల్, సయ్యద్, అక్రమ్, షరీఫ్, వార్డు సభ్యులు మహమ్మద్, మున్వర్ అలీ, మున్ను, ఆయుబ్, ఖలీం, అర్షద్, మోజాన్, షరీఫ్, సాజిద్, ఖరీమ్, నజీర్, మసూద్, హైమద్, రహీం తదితరులు పాల్గొన్నారు.

### న్యాల్‌కల్ మండలంలో..

**న్యాల్‌కల్, జూన్ 29, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి సామూహికంగా గ్రామ శివారులోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కులమతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ఒకరికి ఒకరు కలుసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు.

### మనూర్‌లో..

**మనూర్, జూన్ 29, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఉదయం కొత్త బట్టలు ధరించి గ్రామాల శివారులోని ఈద్గాల వద్దకు చేసుకుని సామూహికంగా ప్రార్థనలు చేసి ఒకరికి ఒకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామాల నుంచి వలస వెళ్లిన వారు తమ తమ స్వగ్రామాలకు చేరుకో వడంతో గ్రా మాల్లో సందడి కానవచ్చింది. పండగను పురస్కరించుకుని కులమతాలకు, రాజకీయ పార్టీలకు అతీ తంగా బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

### నాగల్‌గిద్ద మండలంలో..

**నాగల్‌గిద్ద, జూన్ 29, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి గ్రామ శివారులోని ఈద్గాల వద్దకు చేరుకుని సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ పండగ శుభాకాం క్షలు తెలుపుకున్నారు.

### ఝరాసంగంలో..

**ఝరాసంగం, జూన్ 29, ప్రభాతవార్త:** మండల కేంద్రం తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురు వారం బక్రీద్ పండగను భక్తి శ్రద్దలతో ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు సామూహికంగా ప్రార్థనలు నిర్వ హించారు. పండగను పురస్కరించుకుని ఒకిరికి ఒకరు ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇమామ్‌లు పండగ ప్రాముఖ్యతపై వివరించారు.

# భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి



రామలింగేశ్వర ఆలయంలో సప్తహా భజనలు చేస్తున్న భక్తుల దృశ్యం

**న్యాల్‌కల్, జూన్ 29, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో ఆశాడ మాసాన్ని పురస్కరించుకుని సప్తహా భజనలకు గురువారం శ్రీకారం చూట్టారు. గ్రామంలోని రామలింగేశ్వర ఆలయంలో ఆశాడ మాసంలో సప్తహా భజనులు నిర్వహించడం ఆనవాయతీగా వస్తోంది. గురువారం గ్రామస్థులు ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి సప్తహా భజనలు (వారం రోజులు రౌండ్ ద క్లాక్‌గా) ప్రారంభించారు. గ్రామానికి చెందిన భక్తులు విడ తల వారిగా ఆలయంలో భజనలు చేసేలా ప్రణాళికలు రూపొందించుకున్నారు. వారం రోజుల పాటు భజనలు చేసి ముగింపు సందర్భంగా ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయానికి చేరుకున్న భక్తులకు ప్రసాద వితరణ (అన్నదానం) చేయనున్నట్లు సప్తహా భజన కమిటి నిర్వాహకులు పేర్కొన్నారు.

### న్యాల్‌కల్‌లో..

**న్యాల్‌కల్, జూన్ 29, ప్రభాతవార్త:** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. మండలంలోని రాంతీర్థం గ్రామంలోని రుక్మిణి మాత సమేత పాండురంగ స్వామి ఆలయం, రేజింతల్ గ్రామ శివారులోని శ్రీ సిద్ధివినాయక, రాఘవాపూర్ గ్రామ శివారులోని పంచవటి క్షేత్రంలోని అక్షర స్వరూపిణి శ్రీ సరస్వతి మాత, జ్యోతిర్లింగాలు, సాయిబాబ, శ్రీ వెంకటేశ్వర, గంగ మాత ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. మండలంలోని రాంతీర్థం గ్రామంలోని రుక్మిణి మాత సమేత పాండురంగ స్వామి ఆలయాన్ని అందంగా ముస్తాబు చేయగా గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు ఆలయానికి చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం గ్రామస్థులు ఆలయం నుంచి స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని అందంగా అలంకరించిన పల్లకిలో ప్రతిష్టించుకుని గ్రామంలోని పురవీధుల గుండా భజనలు చేస్తూ ఉరేగిస్తారు. ఉరేగింపు ఆలయానికి చేరుకున్నాక పెరుగుబుడ్డిని పగలకొట్టి ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు (అన్నదానం) చేస్తామని ఉత్సవ కమిటి నిర్వాహకులు పేర్కొన్నారు.



తంగడపల్లి మఠంలో ఏకబిల్వ మొక్కలు నాటుతున్న దృశ్యం

### తంగడపల్లి మఠంలో ఏకబిల్వ మొక్కల పెంపకం

**సాదాశివపేట, జూన్ 29, ప్రభాతవార్త:** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని తంగడపల్లి గ్రామంలోని శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీ గురు గంగాధర మహాస్వామి ఆశ్రమంలో గురువారం ఏకబిల్ల మొక్కలను నాటారు. అంతకు ముందు ఆశ్రమంలో ఉదయం కోటి బిల్వ లింగేశ్వర స్వామికి వృద్ధాభిషేకం, మహా మంగళహారతి పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఆశ్రమ ప్రాంగణంలో నిత్య పూజ కైకర్యాలకు ఏకబిల్వము, త్రిబల్వము, ఆయా రకాలు రంగు రంగు పుష్పాల మొక్కలను శ్రీ షఠస్థల బ్రహ్మ శివయోగి శివాచార్య మహా స్వాములు మొక్కలను నాటారు. కార్యక్రమంలో వేద పాఠశాల నిర్వాహకులు మడపతి మహేష్ స్వామి, అర్చకులు విజయస్వామి, కేదార్నాథ్ స్వామి వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



పట్టణంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

## పట్టణంలో మహాజన్ సంపర్క్ అభియాన్

### -బిజెపి పాలనపై ఇంటింట్లో ప్రచారం

**సదాశివపేట, జూన్ 29, ప్రభాతవార్త:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తన 9 సంవత్సరాల పాలనలో భారత దేశానికి అందించిన సేవలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులపై భారతీయ జనతా పార్టీ నాయకులు పట్టణంలోని పిఎస్ఎంఎల్ కాలనీలోని ఇంటిట్లో అవగాహన కల్పించారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్ర ఇంచార్జి డి నరసింగరావు ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు వినీల్, వీరేశం అధ్యక్షతన కాలనీలోని ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ ప్రగతి కరపత్రాలను అందించి ఇంటి గోడపై బిజెపి బొమ్మను ముద్రించారు. కార్యక్రమానికి అసెంబ్లి ఇంచార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ దేశ్‌పాండే ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాజేశ్వర్‌దేశ్ పాండే మాట్లాడుతూ రవాణా రంగంలో విప్లవాత్మకంగా అభివృద్ధి చేసే రోడ్ల వ్యవస్థను, రైలు వ్యవస్థను, విమాన రగ వ్యవస్థను అత్యంత వేగంగా విస్తరించారని పేర్కొన్నారు. ప్రపంచంలో భారత దేశం పేరును స్మరించుకునేలా తీర్చి దిద్దిన ఘనత ప్రధాన మంత్రికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి అసెంబ్లి కన్వీనర్ పోచారం రాములు, జిల్లా ఉపాధ్యక్షులు ఓదెల మాణిక్‌రావు, పట్టణ అధ్యక్షులు కే శ్రీనివాస్, పట్టణ నాయకులు శివలింగం, శ్రీశైలం, భవాని ప్రసాద్ యాదవ్, ధార రాజేష్, శివకుమార్, మహేష్ యాదవ్, మండల అధ్యక్షులు అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో మరో మారు బిజెపికే అవకాశం

### -తమిళనాడు బిజెపి నాయకురాలు జయంతి



బిజెపి నాయకులకు సూచనలు చేస్తున్న తమిళనాడు బిజెపి నాయకురాలు జయంతి

**కొల్చారం, జూన్ 29, ప్రభాతవార్త:** కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మరో మారు, తెలంగాణ రాష్ట్రంలో తొలిమారు అధికారంలోకి రావడం తధ్యమని తమిళనాడు రాష్ట్రానికి చెందిన బిజెపి విస్తరక్ నాయకురాలు జయంతి అన్నారు. గురువారం మండలంలోని వరిగుంతం గ్రామంలో బిజెపి నాయకులతో ప్రత్యేకంగా సమావేశం అయి మండల పార్టీ సంస్థాగత విషయాలపై నాయకులతో కలిసి చర్చించారు. కేంద్రం, రాష్ట్రంలో (డబుల్ ఇంజన్ సర్కార్) అధికారంలోకి వచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి, మండల అధ్యక్షులు పాతూరి దయాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పాల్వంచ రాజేందర్‌గౌడ్, ఉపాధ్యక్షులు జంగంగారి శ్రీకాంత్ గౌడ్, వరిగుంతం బూత్ అధ్యక్షులు క్రిష్ణ గౌడ్, నాయకులు అంజి, క్రాంతి, జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్ భాస్కర్, నాయకులు దుర్గా ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సంగన్నకు ఘన నివాళులు

**జహీరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** తిరిగిరాని లోకాలకు చేరిపోయిన నియోజకవర్గంలోని మండల కేంద్రమైన ఝరాసంగంకు చెందిన సుంచు సంగన్న ఆత్మకు శాంతి చేకూరాలని అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గురువారం సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సంగన్న చిత్ర పటానికి నివాళులు అర్పించిన సంగన్న చేసిన సామాజిక సేవలను కొనియాడారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా, అంబేద్కర్ వాదిగా, ఉద్దిష్టుగా సమసమాజ నిర్మాణం కోసం భూమి లేని 45 మంది నిరుపేదలకు 90 ఎకరాల భూమిని ప్రభుత్వం పంపిణి చేసేలా చొరవ తీసుకున్న సంగన్న సేవలు చిరస్మరణీయంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ అధ్యక్షులు డి శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్, సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్, సామాజిక వాగ్గేయకారులు రామచందర్ భీంవంశీ, స్టీడి సర్కిల్ ప్రధాన కార్యదర్శి ఎన్ రవికాంత్, దళిత నాయకులు పొట్‌పల్లి బాలరాజ్, కర్ణం రవికుమార్, కండెం నర్సింలు, బిచ్చయ్య, ముకుంద్, విఠల్ మాదినం అంజయ్య, జనార్ధన్, గడి అశోక్, సుభాష్, గోపాల్, డి కృష్ణ, బాలయ్య, నర్సింలు, గౌతమ్, అమృత్, పాండు, అశోక్, రవీందర్, రాంచందర్, మచ్చేందర్ పాల్గొన్నారు.



సంగన్న చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# సాయిచంద్‌కు ఘన నివాళులు



పోతంశెట్టిలో సాయిచంద్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం



సాయిచంద్‌కు నివాళులు అర్పిస్తున్న సమతా సైనిక్ దళ్ బాధ్యుల దృశ్యం

**కొల్చారం, జూన్ 29, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తన ఆటపాటలతో ప్రజలను చైతన్యవంతులను చేసిన సాయిచంద్ అకాల మరణం తెలంగాణకు తీరని లోటని బిఆర్ఎస్ నాయకులు విచారం వ్యక్తం చేశారు. మండలంలోని పోతంశెట్టిపల్లి చౌరస్తాలో గురువారం సాయిచందర్ మరణం పట్ల సంతాప సభ నిర్వహించారు. పోతంశెట్టిపల్లి చౌరస్తాలో మెదక్ హైద్రాబాద్ ప్రధాన రహదారిపై సాయిచంద్ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. సాయిచంద్ గుండెపోటులో అకాల మృతి తెలంగాణకు తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. సాయిచంద్ చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గడ్డమీది నరసింహులు, సోమ నర్సింలు, చిన్న ఘనపూర్ సొసైటీ వైస్ చైర్మన్ రాజా గౌడ్, యవత నాయకులు ఎర్రోళ్ల ప్రశాంత్, బైకర్ శ్రీకాంత్, విఠల్, అన్వేష్ గౌడ్, మల్లేష్‌గౌడ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



ఎర్రవల్లిలో మౌనం పాటిస్తున్న నాయకులు

### సాయిచంద్‌కు అకాల మృతి తీరనిలోటు

**జహీరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** సామాజిక ఉద్యమ గాయకులు, తెలంగాణ ప్రభుత్వ గిడ్డంగుల కార్పోరేషన్ చైర్మన్ సాయి చంద్ అకాల మృతి తెలంగాణకు తీరని లోటని సమతా సైనిక్ దళ్ కమిటి బాధ్యులు విచారం వ్యక్తం చేశారు. సాయిచంద్ గుండె పోటులో అకాల మృతి చెందడంతో అంబేద్కర్ భవన్‌లో సంతాప సభను నిర్వహించి సాయిచంద్ చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజంలో సమాజికంగా వెనుకబడిన తరగతులను చైతన్యం చేయడానికి తన మదురమైన గొంతును ఉపయోగించారన్నారు. కుల వివక్ష, అంటరాని తనానికి వ్యతిరేకంగా పాటలను ఆలపించి ప్రజలను చైతన్య వంతులను చేసినట్లు గుర్తు చేశారు. మంచి కళాకారుడిని తెలంగాణ కోల్పోవడం విచారకరమన్నారు. కార్యక్రమంలో ఆయా ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### ప్రజా గాయకుడు సాయిచంద్ మృతి తీరనిలోటు

**మర్కుక్, జూన్ 29 (ప్రభాతవార్త):** ప్రజా గాయకుడు, తెలంగాణ గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ మృతి యావత్ తెలంగాణ ప్రజానీకానికే తీరనిలోటు అని సర్పంచ్ భాగ్య బిక్షపతి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో అంబేద్కర్ చౌరస్తాలో సాయిచంద్ మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా గాయకుడు సాయిచంద్ తన మాట, పాటలతో తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ పల్లెలను పాటలతో కదిలించి పాటలను పదునైన ఆయుధంగా మలిచి మలిదశ తెలంగాణ ఉద్యమంలో పల్లెపల్లెలో ప్రతిధ్వనించిన పాటల పోరాట కెరటం అన్నారు. పాట రూపంలో జాతిని జాగృతం చేసే ఆయుధమై ప్రతి గుండెలో మారుమోగాయన్నారు. అంబేద్కర్ బాటలో తన ఆశయ సాధన కోసం పాటలతో ప్రజ లను చైతన్యం చేసిన ఘనత ఆయనకు దక్కిం దన్నారు. సాయిచంద్ అకాల మరణం తెలంగాణ సమాజాన్ని కలచివేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ కనకయ్య, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

### సాయిచంద్ మరణం పట్ల ఎమ్మెల్యే దిగ్భ్రాంతి

**పటాన్‌చెరువు, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్, తెలంగాణ ఉద్యమ గాయకుడు సాయిచంద్ అకాల మరణం పట్ల పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తనగాత్రంతో ధూమ్ ధామ్ పాటలతో తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించడంతో పాటు, గొప్ప నాయకుడిగా ఎదిగే క్రమంలో మృతి చెందడం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. ఇటీవల పటాన్‌చెరువులో నిర్వహించిన సీఎం కేసీఆర్ సభలో అంతా తానై తన పాటలతో ప్రజలందరినీ చైతన్యపరచడంతో పాటు పటాన్‌చెరువులో ఏ కార్యక్రమం నిర్వహించిన అన్న నేను వస్తానంటూ ఆప్యాయంగా కార్యక్రమాలకు హాజరయ్యేవాడని గుర్తు చేశారు. ఆయన మరణం వ్యక్తిగతంగా తనకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం గొప్ప కళాకారుని కోల్పోయిందన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



సాయిచంద్‌తో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి (ఫైల్)